* తెలుగు పత్రికా ప్రపంచంలో ఒక నూత్న వెలుగు।
* సరిక్రొత్త పంథాలో ఒక వినూత్న యత్నం।
* ఆంధ్ర పాఠక మహాశయులకు ప్రప్రథమ డైజస్టు మాసపత్రిక

# నవనీతం

తెలుగుడైజష్టు మాసపత్రిక

ముఖ్య సంపాదకుడు : ఎం. ఎస్. ప్రకాశం, బి. ఏ.

సంపాదకుడు : ఎస్. ఎన్. ఉపాధ్యాయుల

ఆర్టు : గంగాధర్, జ్యోతి, శాస్త్రి

భారతీయ, ప్రపంచ భాషలనుండి ఉత్తమ రచనల అనువాదములు, కార్టూన్లు, ఆకర్షణీయమైన శీర్షికలతో, శృంగార కథలతో, వింతలు – విశేషాలతో, విజ్ఞానం, వినోదంచిలికే "నవనీతం" ప్రారంభ సంచిక జూన్ నెల నుంచి వెలువడుతుంది.

అన్ని భాషలనుంచి స్థాయిగల అనువాద రచనలు కావలెను. ఆమోదించబడిన వాటికి ఉడుతాశక్తి పారితోషికము ఇవ్వబడును.

సంవత్సర చందా, ఒక ప్రత్యేక సంచికతోసహా రు. 8/-
120 పేజీల విడిప్రతి 60 పైసలు.

నేడే చందా దారులుగా చేరండి.

అన్నిచోట్ల డిపాజిట్ కట్టగల ఏజంట్లు కావలెను.

ఫోన్ : 112 గ్రామ్స్ : "TRADERS"

**నవనీతం పోస్టుబాక్సునెం. 44 విజయనగరం-1.**





# సుబ్బలక్ష్మి పెళ్ళి

సుబ్బలక్ష్మికి ఇంకా జ్ఞాపకం వుంది. పెద్దక్కయ్య అనసూయ పెళ్ళిలో తను యేడ్చి పల్లకీలో కూర్చోవడం. ముందు పెద్దాపురం బ్యాండువాళ్ళు "అభియ ములాకే" పాట వాయించడం, తను కళ్ళెత్తి అక్కయ్యవైపు చూస్తున్న కొత్త పెళ్ళికొడుకనే బావవైపు [illegible]. [illegible] గంధం గిన్నెలో చందనం తనమీద జల్లడం...

ఉత్సాహాన్ని యే యితర వ్యాపకాలూ జయించలేని రోజులవి. తరువాత తనకు పధ్నాలుగేళ్ళప్పుడు చిన్నక్క విశాలాక్షి పెళ్ళయింది. ఈసారి పెద్దక్క పెళ్ళంత ఆర్భాటం జరగలేదు యింట్లో. అదీ తనకు తెలుసు. కానీ కారణాలు తెలుసుకుందుకు వుత్సాహ పడలేదు. ఉత్సాహం చూపించనందుకు అత్తయ్య వెటకారం చేసింది.

"నీకూ అవుతుంది లేవే పెళ్ళి... తోటి పెళ్ళి కూతురిలా పల్లకీ ఎక్కనవసరం లేదని..."

అసలు తను పల్లకీ యెక్కుతానందా? ఎక్కాలనుకుందా! ఏవీ అనుకోలేదు.

అమ్మా నాన్నా ఇంట్లో అందరూ రెండు పెళ్ళిళ్ళూ కలిపి చెయ్యాలని తహతహ లాడ్డం, ఆపైన 'దాని దురదృష్టం మళ్ళీ ఖర్చు తప్పదు' అనుకోవడం జరిగింది. ఆ దురదృష్టం అనే పదం కింద నలిగేది తనేనని తెలిసినా మనసు చివుక్కుమనలేదు. వీళ్ళు ప్రతీదీ కొండంతలు చేసుకుని బాధపడతారంటే అనుకుంది. కొత్త బట్టలు కట్టుకుని పెళ్ళి రెండు రోజులు హాయిగా తిరిగింది.

అవన్నీ యెదగని వయస్సులో జరిగినవి. రెండేళ్ళు గిర్రున తిరిగాయి. తను స్కూల్ ఫైనల్ ప్యాసయింది. కాలేజీలో జేరాలని లోపల అనుకుని ఆపైన తల్లి ముందు ప్రాధేయపడితే యెన్నో సమస్యలు తనకు తెలిసినవీ, తెలియనివీ బయటు పడ్డాయి.

తండ్రికి వయస్సు వస్తోంది. రాబడి తగ్గుతోంది. అక్కల పెళ్ళిళ్ళకు కొండ గుర్తులుగా యింకా అప్పులు మిగిలే వున్నాయి. ఆపైన వాటికి జతపడుతూ అన్నయ్య చదువు. అన్నీ చెప్పింది తల్లి.

"రేపు నీ పెళ్ళి యెలా అని మేం బాధ పడుతూంటే మధ్య యీ చదువొకటా, మళ్ళీ" అంది.

"చదువుకుని నేను వుద్యోగం చేస్తానే"

జానకమ్మగారు నమ్మలేదు ... నవ్వింది, ఆనవ్వు వెనక హేళనలేదు. అసంభవం సుమా అన్న సూచన వుందనిపించింది.

అయితే, తనకేం వ్యాపకాలు లేవు... తలగడ గలేబులు కుడుతుంది. డోర్ కర్టెన్స్ అల్లుతుంది; నావెల్స్ చదువుకుంటుంది. ఉదయం కాఫీ కలుపుతుంది. తల్లి వంట్లో బాగాలేని రోజు వంట చేస్తుంది — అంతే.

చదువుకోలేకపోయానన్న జ్ఞాపకం సుబ్బలక్ష్మిని కొంతకాలం మాత్రమే బాధ పెట్టింది. అందని వాటి గురించి ఆలోచించి ఆపైన నిర్దిష్టమైన నిర్ధారణలో అప్రయత్నం నిరమించుకోవడం మనిషి వికాసాన్ని పెంపొందిస్తుంది. అందుకే ఆర్థిక పరిస్థితులతో ముడిపడి నడువాగిపోతే సుబ్బలక్ష్మి బాధపడలేదు.

ఆమెను మొదట 'పోనివ్వు' అనిపించి ఆ తరువాత ఆశ్చర్యంలోకి





గెంటి, ఆపైన నిరాశనుంచి విరక్తిలోకి గెంటింది తనపెళ్ళి సమస్యే.

'దీనిపెళ్ళి కానిచ్చెయ్యరా ... యెన్నేళ్ళని?' బామ్మ కంఠం దుగ్ధపడుతోంది.

"ఏదో సంబంధం చేసెయ్యాలనే అనుకుంటున్నాం... ఘటన వుండాలి" తల్లి చాలామందితో చెబుతూ వుంటుంది. ఓరాత్రి నిద్రపట్టక ఆలోచిస్తూంటే పడగ్గదిలోంచి తండ్రి తల్లితో అంటున్న మాటలు సుబ్బలక్ష్మి చెవిన పడ్డాయి.

"డబ్బుతో దీని పెళ్ళి కానిచ్చేద్దామా అంటే అదీ కుదరదు. అలాగని దాని అందం చూసి ముచ్చటపడే వాడు వస్తాడా అంటే..."

"అందం ఎవరికికావాలండీ... ... డబ్బుగాని" ఆ తరువాత రాత్రినుంచి ప్రతీ రాత్రీ తన పెళ్ళి వాయిదా పడ్డానికికాదు, ఆలస్యం కావడానికి రెండే రెండు కారణాలు కన్పించాయి సుబ్బలక్ష్మికి. మొదటిది ఆర్థికసమస్య. రెండోది తన రూపం.

ఆర్థిక సమస్యలు తీరి యింటికి తన బరువు తగ్గడం అంత త్వరగా జరిగే పనికాదు. ఏ అదృష్టం వల్లనో డబ్బొచ్చి—ఇల్లంతా సిరిపూసి వేల కట్నంతో తన పెళ్ళి జరగడం కలలో కూడా అసంభవమే. ఇక రెండోది తన అందం... తను అందగత్తేనా? అసలు అందానికి కొలమానంగానీ, కొలతబద్దలుగానీ వున్నాయా? ఉంటే ఎక్కడ? చుట్టూ వాసననూనెలు, పౌడర్లు, శరీరంలో వంపులుచూపించే బట్టలు, నీడను కన్పించేటట్టు చేసే నగలు—వాటిమీద తనకు నమ్మకం లేదు—రవివర్మ చిత్రాల్లోలాగా, వీనస్ విగ్రహంలా అందమైనదా తను? కాదు. కాకపోతే తన పెళ్ళి కాదా?

ఐతే తల్లీ దండ్రీ మాటలప్రకారం —ఈ లోకంలో పెళ్ళిళ్ళు జరిగేది డబ్బున్నవాళ్ళకీ, అందగత్తెలకేనా? ఉహూఁ! వాళ్ళకు తెలియదు...

మనిషికి తెలియని మరోశక్తి మనిషిచుట్టూ తిరుగుతూ వుంటుందనీ, కర్మ, లేకపోతే దేవుడనేవాడో ఈ మనిషికి మంచో చెడో చేస్తూవుంటాడనీ—అది గీసిన గీటు దాటడం మనుష్యులన్నవాళ్ళకి అసాధ్యమనీ అనుకుని సుబ్బలక్ష్మి కొన్ని రోజులు వూరట పొందింది.

● ● ●

ఎంతటి ఆస్తికుడైనా తనకు దేవుడొచ్చి భోజనం తినిపిస్తాడని అన్నం ముందు కళ్ళుమూసుకుని కూర్చోడు. దానికి కారణం, ఎదటివాళ్ళ శక్తి మీదకన్నా కొంతలో కొంత తన స్వశక్తి ప్రతీ పనికీ అవసరమని తెలుసుండడం మూలంగానే అనుకుంటుంది.

ఈలోపున సుబ్బలక్ష్మిని యిద్దరు ముగ్గురు పెళ్ళి కొడుకులు చూసి ఎళ్

పోయారు. వెళ్ళేముందు పెళ్ళివారు, వెంటనే జవాబు వ్రాస్తామనేవారు. నారాయణగారూ, జానకమ్మగార్ల మాటయేమోగాని సుబ్బలక్ష్మి మాత్రం ఆ జాబులు కోసం పడిగాపులు పడి యెదురు చూసేది. ఒకటి రెండు జవాబులు చదివి జీర్ణం చేసుకుంది. కొన్నిటిలో యింకా కట్నం కావాలని, మరికొన్నిటిలో మావాడు యిప్పట్లో పెళ్ళి వద్దంటున్నాడనీ వుండేవి.

'వాళ్ళు ఆగమన్నంతకాలం ఆగుతాం అని వ్రాయండి' అనేదితల్లి.

'ఇది నచ్చలేదేమో ... బాగుందని అలా రాసి వుంటారు' తండ్రి జవాబు.

తండ్రి అలా అనగానే ఆయన్ని మింగెయ్యాలన్నంత కోపం వచ్చేది సుబ్బలక్ష్మికి. వాళ్ళు వ్రాయనిదానికి అర్థాలు తీస్తారేం అని.

తండ్రిమీద కోపం తగ్గిన తరువాత ఆమెకు తెలియకుండానే ఆ కోపం తనమీద విరుచుకుపడేది. అద్దం ముందు నిలబడ్డా వంటరిగా ఆలోచించుకుంటున్నా, పడుకున్నా ఏదో చీదర తన శరీరాన్ని కాశేసేది. కట్టుకున్న ప్రింటెడ్ వాయిల్ చీర, లాన్‌క్లాత్ జాకెట్టు, తల్లి తన కోసం మిగిల్చిన వంటిపేట గొలుసు, యెదిగిన శరీరం, ఆశలూ మెదడును గిరగిర తిప్పేవి. తనకిప్పుడు యిరవై యేళ్ళు. తనతోటివారు పద్మ, లలితా పెళ్ళయి కాపురాలు చేసుకుంటున్నారు. వసంత మెడిసిన్ చదువుతోంది. మాలతి రిసెర్చి చేస్తోంది.

వాళ్ళందరూ తనలా ఆలోచిస్తారా? వాళ్ళ మెదళ్ళు తన మెదడులా చిత్తుకాగితంలా తయారయ్యాయా? తనకు లేనివి–వాళ్ళకు వున్నవి యేమిటి? ఒక్క పేదరికం మూలంగానే తను వెనకపడుతోందా? లేక తనలో కొన్ని శక్తులు లేవా? తనకు తెలుసున్నంత వరకూ పెళ్ళయిన పద్మా–లలితా యేమంత అందగత్తెలు కారు. అయితే వాళ్ళకు పెళ్ళిళ్ళెలా అయ్యాయి? అర్థం కాలేదు. తన భయాల్ని జతచేసి ప్రాణంలో ప్రాణం అయిన పద్మకు వుత్తరం వ్రాసింది. పద్మ జవాబు వ్రాసింది దానికి:

'సుబ్బులూ,

నీ వుత్తరం నాకాశ్చర్యంకలిగించలేదు. భయపడ్డాను. ఎందుకంటావేమో. చాలామంది ఆడపిల్లలకు నువ్వు ప్రతినిధిగా పెళ్ళి అనే వ్యవస్థతో వొకచేత్తో లేమినీ, మరోచేత్తో అంతంతమాత్రం అందాన్ని పుచ్చుకుని పోటీపడ్డం చూసి. డబ్బులేక నీ పెళ్ళి ఆగిపోతూంటే దానికి బాధ్యులం నువ్వూ, నేనూ, మనం కాదు. మన సంఘం. తత్ కారణంగా యేదైనా విప్లవం నువ్వు తీసుకు రాగల్గినా, నీకు జరిగేది నష్టమయినా, ముందుతరం ఆడపిల్లలకు నీ వల్ల మేలు జరుగుతుంది. అది మాత్రం నిజం. కానీ అంతటి విప్లవం లేవనెత్తే శక్తి మనకు లేదేమో. ఇక రెండోది. నువ్వు అందగత్తెవు కానని బాధపడ్డావు ... అందం ... ఇది చాలా ఘాటైన పదం. ఇద్దరు పిల్లలు పుట్టడంతోనే అమ్మమ్మలయిపోతున్న యీ దేశం ఆడపిల్లల అందంమీద అత్యాశ పెట్టుకునే మగవాళ్ళ బుర్ర మీద నాకు నమ్మకంలేదు. అందం దైవ ప్రసాదం. కావాలంటే వచ్చేది కాదు. అయినా నీ మీద నీకు నమ్మకం వుండాలి. నేను అందగత్తెననీ, అందువల్లే నన్ను మా ఆయన పెళ్ళాడారనీ, ఆయన అనగా నేనెప్పుడూ వినలేదు. ఓసారి మాటల్లో అన్నట్టు గుర్తు—నా కళ్ళో, లేకపోతే మెత్తని వొత్తయిన జడో ఆయన్ని ఆకర్షించిందట. మగాళ్ళు పిచ్చివాళ్ళంటాను నేను. వాళ్ళకు కావలసింది వాళ్ళకు తెలియదని, మనకు తెలుసుండీ తిరిగి వాళ్ళకు యివ్వాల్సిందేమిటా అని మధన పడతాం మనం. ఇరవై యేళ్ళ వయస్సేమీ భయపడాల్సింది కాదు. మా కన్నా, ముందు ముందు నీ అనుభవమే నీకు వెలుగవుతుంది—పద్మ'

సుబ్బలక్ష్మి ఆ వుత్తరం పదిసార్లు చదివింది. తనకు కావలసింది ఆ వుత్తరంలో వుందో లేదో తేల్చుకోలేక పోయింది ఆఖర్ని.

ఇప్పటికి తనని చూసినవాళ్ళు యెంతమందో సంఖ్యల వారీగా, పేర్ల వారీగా తనకు తెలుసు. నిజంగా తననా క్షణంలో అడిగితే ఫలానా వెంకట్రావుకు మెల్ల కన్ను అని, మరో రామారావుకు బట్టతలనీ, వంకర నడకనీ రకరకాల వ్యాఖ్యలు చెయ్యగలదు. అయినా, తనెందుకు చెయ్యలేక పోయింది? ఎందుకు చెయ్యలేదు? మగవాడిలో కూడా ఆడది చాలా కావాలనుకుంటుందే, చూడాలనుకుంటుందే? మగవాడేనా మన్ననకు అర్హుడు?

తనకు సమాధానం ఎవరినుంచి రాదనుకుందో అక్కడినుంచేవచ్చింది. అరవైయేళ్ళ బామ్మగారు సుబ్బలక్ష్మి అదోలా వుండడం చాలారోజులుగా గమనిస్తూనేవుంది. అందుకే ఆ రాత్రి పదిగంటలవేళ కదిలించి, ఆశా నిరాశలమధ్య ఆకులా అల్లల్లాడే మనవరాలి అంతర్యంలో బీటలుచూసి ఆక్రోశించి, ఆపైన అతికించాలని, ఏవేవో

---

- హైస్కూలు వార్షికోత్సవానికి రాజకీయ నాయకుడిని అధ్యక్షుడుగా పిలిచారు. ఆయన అధ్యక్షోపన్యాస మిస్తూ యిలా చెప్పాడు :

'బాలబాలికలారా! విద్య అంత మంచివస్తువు ప్రపంచంలో మరొకటి లేదు. విద్య ప్రతివాడికి అవసరం. మాటవరసకి గణితశాస్త్రం తీసుకోండి. ఈ శాస్త్రంవల్లనే మనకి తెలుస్తుంది. రెండురెళ్ళు నాలుగని, నాలుగు నాలుగులు ఎనిమిదని, ఎనిమి దెనిమిదులు—ఊ–ఊ–ఊ— అలాగే భూగోళం చూడండి ... ... ...'

ఓదార్పుమాటలు చెప్పింది. అంతా విన్న సుబ్బలక్ష్మి కన్నీటిమడుగైంది. ఇరవైయేళ్ళవ్యక్తిత్వం, ఇరవైరోజుల పసితనంగా మారి బామ్మగారి అక్కున అంటుకుపోయింది.

"ఓసి పిల్లా, ఏడవకు, తప్పు. డబ్బు ఎక్కువకావాలని అడగలేక కొందరు డొంకతిరుగుడుగా వ్రాస్తారంతే. నువ్వేం అనాకారివా? ఎవరు చెప్పారు?"

"నన్నేడిపించడానికి కాకపోతే సూటిగా వ్రాయకూడదా బామ్మా!"

"నీ కొడుకు పెళ్ళికి నువ్వలా చేద్దువుగాని లే" అంది.

బామ్మ తనని ఓదారుస్తోందని తెలుసు. వీపు నిమురుతోందనీ తెలుసు. ఆ వడిలిన చెయ్యి తన వంటిమీద శీతలవాయువులు ప్రసరించగలదనీ తెలుసు. ఆ క్షణంలో ప్రపంచాన్ని తననీ మర్చిపోయింది సుబ్బలక్ష్మి.

ఇటు కూతురుకన్నా అటు తల్లిదండ్రులు సుబ్బలక్ష్మి పెళ్ళి గురించి తహ తహ లాడి పోతున్నారు. మనవరాల్ని ఓదార్చినా, కార్యసాఫల్యం జరిగేది యెలా అని బామ్మగారు ఆలోచిస్తూనేవుంది.

"ఈ సారి వున్న ఆ ఎకరం అమ్మి పారేసేనా దీని పెళ్ళి చెయ్యాలి, ఆ తరువాత మగవాళ్ళు ముష్టెత్తుకోనీ" అనుకున్నారు నారాయణగారు.

"దీని పెళ్ళయితే ఏడుకొండ లెక్కుతాం" అని దణ్ణం పెట్టుకుని, వెండి రూపాయి మీద కట్టిందిజానకమ్మ.

● ● ●

"మధ్యాహం పెళ్ళివారొస్తారు... ఇంకా నిద్రేమిటి, లే, సుబ్బులూ" బామ్మగారు మనవరాల్ని లేపుతోంది... ...

"పదేళ్ళనుంచి వస్తున్నారు, రానివ్వు బామ్మా. నాకూ వాళ్ళకి కొత్తేముంది?" అంది సుబ్బలక్ష్మి.

"ఛా పెంకి ఘటం" బామ్మగారు సుబ్బలక్ష్మికి కితకితలు పెట్టింది ... నవ్వుతూ వంకరలు తిరిగి పోయింది. సుబ్బలక్ష్మి లేచి తలంటి పోసుకుంది. పక్క పాపిడి తీసుకుని జడ అల్లుకుంది. తెల్లచీర నీలం బోర్డరుది కట్టుకుంది. గుండ్రంగా తిలకం అద్దుకుంది ... తనలో తనకే కొత్త సుబ్బలక్ష్మి కన్పిస్తోంది.

"ఈసారి... ఈ సారి" అనుకుంటోంది పెళ్ళి కాని, పాతికేళ్ళకు దగ్గరవబోతున్న సుబ్బలక్ష్మి.

మామూలు ప్రకారం పెళ్ళివారి వొప్పుదల కోసం యింటిల్లిపాదీ యెదురు చూస్తున్నారు. సుబ్బలక్ష్మికి మరీ ఆత్రుతగావుంది. పద్మ వ్రాసిన వుత్తరం మనసులో పలుకుతోనేవుంది. తను అనవసరంగా తపన పడకూడదు. ఉన్నదానితో ఉత్సాహపడ్డం నేర్చుకోవాలి. ఉత్తరం పోస్ట్‌మన్ నుంచి సరాసరి తనే అందుకోవాలని నిర్ధారణ చేసుకుంది. అలాగే జరిగింది.

చదివిన తరువాత – చదవబోయే ముందటి సుబ్బలక్ష్మి కాలేక పోయింది. పాతకథే. గుండెల్నిపిండే వ్యథే. "అమ్మాయి మావాడికి నచ్చలేదట" క్రింద పెళ్ళి కొడుకు తండ్రి సంతకం. "కారణం?" అనిగట్టిగా అరిచింది సుబ్బలక్ష్మి. ఆ అరుపు యెవరూ వినలేదు. లేకపోతే ఆ అమ్మాయికిపిచ్చెక్కిందనుకునేవారు. మరీ మనసెరిగినవాళ్ళయితే ఆ కన్నీటిని – తమ కన్నీటితో కప్పి వోదార్చేవారు. అంతలా మారిపోయింది సుబ్బలక్ష్మి.

● ● ●

నిజానికి సుబ్బలక్ష్మికి పిచ్చెక్కలేదు... ఆలోచనలతో మెదడు పదును దేరింది. మొదట కొంత ఆవేశం కలిగింది. ఆ తరువాత తన మీద తనకే అసహ్యం పుట్టింది అఖర్న విరక్తి కలిగింది. ఆ విరక్తి యెక్కడకు తీసుకు వెళ్ళి వదులుతుందో ఆమెకు అవసరం లేక పోయింది. తుది మెట్టుగా తెగింపు మెదడులో విజయ ధ్వజం నాటింది.

"నువ్వెళ్ళి రారా, రాజమండ్రీ వోసారి... మరో వెయ్యి యిస్తామంటే వొప్పుకోకపోరు" బామ్మ తండ్రిని పోరుతోంది.

సుబ్బలక్ష్మికి యేడు పొచ్చినంత పనైంది. ఆ రాత్రంతా ఆలోచించి వో నిర్ణయానికి వచ్చి, వచ్చిన నిర్ణయాన్ని ఆచరణలో పెట్టాలంటే చేతులూ కాళ్లు ఆడలేదు. తను తొందర పడుతున్నానా అని కలవర పడింది. కానీ తనకు కావలసింది తనమీద నమ్మకం. తన విలువ యెంతో, మనిషి విలువ యెంతటిదో అంచనా కట్టి చూపించాలంటే అంతకుమించి మార్గంతోచలేదు. లేచి నెమ్మదిగా లైటు వెలిగించి ఉత్తరం మొదలుపెట్టి, పూర్తిచేసి నాలికచివర తడితో కవరు అంటించింది. ఉత్తరం ముగించి... "ఔను ... తెలిసిరావాలి ... ఎంతకాలం నేనీ నరకాన్ని భరించగలను? అందుకే చేశాను..." అనుకుంది. వెళ్ళి నిద్రపోడానికి మంచం మీద కూర్చుంటే "ఏం చేస్తున్నావే యింకా" అంటూ బామ్మ పలకరించింది... ...

"ఏం లేదు... ..."

"మీ నాన్న రేపు రాజమండ్రీ వెడతాట్ట."

"ఎందుకు?" కొంచెం భయంగానే అడిగింది.

"నీ మొహంలా వుంది... పెళ్ళి ముహూర్తం స్థిరపర్చడానికి."

"నేను నచ్చలేదని వ్రాశారుగా ... ఇంకెందుకు దండగ?" అనేసింది.

"నచ్చకపోవడమేం లేదు... ... అంతా డబ్బు... డబ్బుతో వుంది..."

డబ్బుతో కానిది లేదా... మరి మనిషి మాటేమిటి? అంగం మాటేమిటి? ఆకర్షణమాటేమిటి? తక్కినవన్నీ మొదటిదానిముందు పీగపోతాయా? లేక మిగతావి గండె నెగ్గుతాయా? తన అనుమానాలు బామ్మనుంచి తీర్చుకోవాలనపించ లేదు, ఆ రాత్రివేళ సుబ్బలక్ష్మికి.

రాజమండ్రి వెళ్ళిన నారాయణ

గారు రెండు రోజుల తరువాత నవ్వు మొహంతో తిరిగొచ్చారు. ఆ తరువాత ఎకరం పొలం అమ్మేశారు... మగపెళ్ళివారు కోరిన కట్నంకన్నా తక్కువకే ఒప్పుకోవడం జానకమ్మ గారికి ఆనందం కలిగించింది. బామ్మ గారు పెళ్ళి పనుల హడావిడిలో ప్రపంచంమాట మరిచిపోయింది.

ఇంట్లో యిన్ని జరుగుతున్నా, పెళ్ళి కుదిరిన సుబ్బలక్ష్మి మానసికంగా ఆనందించలేకపోతోంది. తనకు పెళ్ళి జరిగి పెద్ద సమస్య తీరుతోంది. పాతికేళ్ళ తన కన్నెచెర వదుల్తోంది—తెలిసిన స్నేహితురాళ్లు సంబరపడుతూ పలకరించారు. అటు అందం తక్కువనీ, ఆ తరువాత కట్నంకావాలనీ అన్న పెళ్ళివారు, కొన్ని మెట్లు కిందకేదిగారు. తండ్రి పరంగా, యింటి పరంగా అది ఆనందించాల్సిన విషయం. కానీ ... తను యేమని ఆనందిస్తుంది? ఏం పొందిందని సంబరపడాలి అనుకుంది పెళ్ళికూతురు సుబ్బలక్ష్మి. ఇంతలో పద్మ వుత్తరం వ్రాసింది. అందులో సారాంశం 'ఇంతకాలంనీలో అందం లేదనీ ఆకర్షణ లేదనీ వొట్టి డబ్బుకే విలువున్న రోజులని వాపో యావుకదా ... నీ మటుకు చెప్పు ... మరిది బావుంటారని వ్రాశావు. అంతో యింతో చదువుకున్నవాడు. అలాంటి మగవాడు అతిసాధారణ కట్నంతో నిన్ను పెళ్ళి చేసుకుంటున్నాడంటే ఆ నిర్ధారణ వెనక డబ్బు ఆశ వుందనగలవా యింకా ... యింకో విషయం. మా శ్రీవారికి మీవారు బాగా తెలుసుట ...' అని.

సుబ్బలక్ష్మి పెళ్ళయ్యింది. కాపురానికి వెళ్ళింది. భర్తతో పరిచయం అనురాగంగా మారి విడలేనిదిగా అవుతోంది. అయినా అప్పుడప్పుడు సుబ్బలక్ష్మి తన ప్రశ్నకు దొరకని జవాబు కోసమే యెదురుచూస్తోంది. భర్తను అడిగే అవకాశం రాలేదు. తను తొందరపడో క్కావాలనో కాబోయే భర్తకు ముందుగా నే వుత్తరం వ్రాసింది ... అందులో విషయాలు ఆయన తనముందు ప్రస్తావిస్తారని – అందుకు జవాబులు ఆలోచించే పెట్టుకుంది. కానీ అతను కదపక పోవడం ఆమెను మరింత యిరుకున పడేశాయి.

ఆడది వో మొగవాణ్ణి స్వంతం చేసుకుంటుంది. స్వంతం చేసుకునేది యే ఆయుధంతో ? అందరిమాటూ యెలావున్నా తనపెళ్ళి యెలా జరిగింది? డబ్బుతో తను భర్తను కొనుక్కోలేదు. మరి అందగత్తె కాదని మొదట తిరస్కరించిన భర్త పెళ్ళి చేసుకుని అభిమానిస్తున్నాడంటే అది నటనా ... నిజమా ... వొక్కొక్క రాత్రి పక్కనున్న భర్త అమాయకంగా అల్లరి చేసినా ఆప్యాయత చవి చూపిస్తున్నా నమ్మలేకా, అటు అనుభవశాలిగా కిమ్మనలేకా విలవిల్లాడి పోతోంది. మనసులో బాధ నంతా పద్మకు వుత్తరం వ్రాసింది ... పద్మ వెంటనే జవాబు వ్రాసింది.

"నీ ఉత్తరం అందింది ... ... కానీ పూర్వపు నీ అనుమానాలు నిన్ను వదిలి పెట్టనందుకు ఆశ్చర్యపోతున్నాను సుబ్బులూ. నువ్వు అమాయకురాలివే ... ... హనుమంతుడికి తన బలం తనకు తెలిసేదికాదుట. ఎవరో చెబితే గాని తెలుసుకోలేక పోయేవాట్ట. అలావుంది నీ కథ.

ఏమీ లేనివాడు, కటికదరిద్రుడు, లంకెల బిందెలు దొరికితే ఆశ్చర్యంతో ఉక్కిరి బిక్కిరవుతాడు తప్ప ఆనందించలేడంటారు.

మనల్ని హామేషా దూషించే శత్రువులకన్నా—మనకోసం ప్రాణం పెట్టే స్నేహితుల్నే యెక్కువ అనుమానిస్తాం. ఇదంతా ఆలోచిస్తే మనిషి అతీతంగా జరిగేవాటిని నమ్మేటంతగా ఎదగలేదనిపిస్తుంది. లేకపోతే నీ భవిష్యత్ మీద నమ్మకం లేక, నువ్వు మరిది మధుసూదనానికి పెళ్ళిముందు ఉత్తరంవ్రాయవు.

అతను మావారికి ఆ ఉత్తరం చూపించాడు ... నేనూ చదివానులే. నువ్వు వ్రాశావు గుర్తుందా ... 'కట్నం మరీ ఎక్కువకావాలన్న మీ ఆశయం చెడ్డదైనా నేను భరించగలనుగానీ— నేను నచ్చలేదనే అబద్ధంతో నామీద నాకున్న నమ్మకాన్ని చిత్రవధ చెయ్యకండి. పెళ్ళి చేసుకునే వ్యక్తిగా మీ నిజమైన అభిప్రాయాన్ని మీరు వ్రాయండి, ఇప్పుడైనా' అని వ్రాశావు. అంతకుముందు చాలామంది అలా చేసి ఉత్తరాలు వ్రాసిన మూలంగా ... నిజానికి మధుసూదనం అయినవాళ్ళ ఒత్తిడికి తలొగ్గి మీ యింటికి పెళ్ళి చూపులకు వచ్చాట్ట. అంతంతమాత్రంగానే నిన్ను చూశాట్ట. చాలాకాలం చెరగనిముద్ర వెయ్యడానికి నువ్వు అప్సరసవి కాని మూలంగా అప్పుడే మర్చిపోయాట్ట ... కానీ నీ ఉత్తరం ఛెళ్ళున తగిలేసరికి —ఎందుకో నిన్నే పెళ్ళి చేసుకోవాలనిపించిందిట. అప్పుడే, నువ్వు ఎంతో ముచ్చటగా నడుస్తూ హాలులోకి రావడం, అడిగిన ప్రశ్నలకు మంచి ముత్యాల జవాబులు వెదజల్లడం, పలకడం అన్నీ ఆకర్షణలై గుర్తుకు వచ్చాయిట ... ఆపైన అన్ని

---

మద్రాసులో చాలా మందికి అస్తమానం తమలపాకులు నమలడం అలవాటు. కిళ్ళీకొట్లో తమలపాకులు, వక్కపొడి కొనుక్కుని రోడ్డు మీద నడుస్తూనే ఆకులకి సున్నం రాసుకుని నముల్తూ వుంటారు. చేతికంటిన సున్నం కనపడిన ఎలక్ట్రిక్ స్తంభానికల్లా రాస్తూ పోతూ వుంటారు. మద్రాసులో ఏ స్తంభాన్ని చూసినా సున్నం మరకలే కనిపిస్తాయి.

వీళ్ళకోసం ఒక బాబ్జీ ఒకకొత్త రకం నరకం ఊహించాడు. అక్కడ స్తంభాలు, గోడలు వుండవు.

సీమించి అంతధైర్యంగా ఉత్తరం వ్రాసిన ఆడపిల్లను భార్యగా కాదన లేకపోయాడట... ... ... నీ మాటలు చెబుతూ అతను నవ్వుతూంటే అతని కనుపాపల్లో నాకు నువ్వే కన్పించావు.

ఇప్పుడు చెప్పు. మధుసూదనానికి నీలో ఏం కన్పించింది? నీ డబ్బా? అందమా... మనిషికి యేంకావాలో ఏది అక్ఖరలేదో తెలియదని వప్పుకో. ప్రతిమనిషి తన జీవితాన్ని వెదికి చూసుకుంటే - యేవొకటి రెండు క్షణాల్లోనో ఆకర్షవంతంగా హర్షవంతంగా బ్రతికిన ఆనవాళ్ళు కన్పిస్తాయి. అవే మనిషిని మరో మనిషికి జతచేసి పీడని ముళ్ళు వేస్తాయి ... పద్మ...'

సుబ్బలక్ష్మి నివ్వెరపోయింది... తనమీద నమ్మకం కొత్త దుస్తులతో నాట్యంచెయ్యడం కన్పించింది. అద్దంలో చూసుకుంటే తనరూపం బదులు భర్త రూపం కన్పించింది. వెనక్కి చూసింది - యెవరూ కన్పించకపోతే మరీ సిగ్గుపడిపోయింది...

ఆ రాత్రి భర్తను ధైర్యంచేసి అడిగేసింది. అనుమానం తీరక 'ఆ రోజు నా వుత్తరం చదివి యేమనుకున్నారు...' అని.

'ఏ వుత్తరం' అన్నాడు పరాకుగా మధుసూదనం...

సుబ్బలక్ష్మి దగ్గర అంతకుమించి మరో ప్రశ్నకు చోటు లేకపోయింది. అరక్షణంలో ఆలోచించి నవ్వుతూ సుబ్బలక్ష్మి దగ్గరకు వచ్చి హటాత్తుగా గుండెలకు హత్తుకున్నాడు మధుసూదనం ...

సుబ్బలక్ష్మి తప్పించుకోలేక రెండు చేతులమధ్య వుండిపోయి... 'ఇదేమిటి' అంది... చిన్నగా...

'నీ ప్రశ్నకు నేనిచ్చే జవాబులో మొదటి...'

'ఛీ' అంది సుబ్బలక్ష్మి నవ్వుకోడానికి అవకాశం లేక...

□□□




# నవ్వాలి నవ్వాలి

- సినిమాల్లో చిన్న వేషాలువేసే ఒక యాక్టరు హొటల్లో కూర్చుని కాఫీ తాగుతున్నాడు.

  అతన్ని చాల సేపటినుంచి పరకాయించి చూస్తున్న సర్వరు 'మిమ్మల్ని ఎక్కడో చూసినట్టుందండి' అన్నాడు.

  యాక్టరు కాలరు సర్దుకుని చిరునవ్వుతో 'సినిమాల్లోనేమో' అన్నాడు.

  సర్వరు 'అయ్యుండచ్చు. నేను వారానికి రెండు మూడుసార్లు సినిమా కెడతాగా. ఏ హాల్లోనో చూసుంటాను' అన్నాడు.

- భర్త: 'ఇవ్వాళ్టికి మన పెళ్ళయి సరిగ్గా పాతికేళ్ళయింది. నమ్ముతావో లేదోగాని, అచ్చు మన పెళ్ళిరోజు నెలా వున్నావో ఇవ్వాళా అలాగే వున్నావు.'
  భార్య: 'ఎందు కుండనూ? అవాళ కట్టుకున్న చీరేగా ఇది?'

- కవి భార్య: 'మా ఆయన రామాయణం మళ్ళీ రాస్తున్నారు.'
  పక్కింటావిడ: 'కొనుక్కుంటే పోదుటమ్మా! మళ్ళీ రాయడం దేనికి?'

- ఋణగ్రస్తుడు: డబ్బు బాకీ పడ్డవాడు.
  ఋణదాత: బాకీ డబ్బు తిరిగి వస్తుం దనుకునేవాడు.

- 'డబ్బో డబ్బో అంటావుగాని డబ్బు మరీ ఎక్కువగా వున్నా బాధే అనుకో.'

  'బాధేగాని, డబ్బుంటుంది గనక ఎలాగో భరించవచ్చు.'